

# కథ

## దీపా రవీంద్ర

# బాంధవ్యానికి మరో వైపు

"ఇక మిగిలింది మా పెద్ద చెల్లెలు, మావగారే" నిట్టూరుస్తూ అన్నాడు షణ్ముఖరావు.

"మరీ ఆడపిల్లనడిగితే ఏం బాగుంటుందండీ" చిన్నబోయిన కంఠంతో అంది తులసమ్మ.

"తప్పదు తులసి... ఇప్పుడు మనకు మిగిలింది అదొక్క దారే. ఏమీ తాకట్టు పెట్టుకోకుండా అప్పు ఎవరిస్తారు మనకు" ఓ నిర్ణయానికి వస్తున్నవాడిలా చెప్పాడాయన. ఇక ఏం చెప్పినా భర్త వినడని ఊరుకొంది తులసమ్మ.

షణ్ముఖరావు ఓ రైతు కుటుంబంలో నుంచి వచ్చాడు. చదువు పూర్తి చేసుకొని ఉద్యోగం కోసం వెతుకుతున్నప్పుడే అటు తండ్రి యాక్సిడెంట్‌లో పోవడంతో పెద్దకొడుకుగా ఇంటి బాధ్యతంతా ఆయనమీదే పడింది. అటు పొలం పనులు చేయడంలో పెద్ద నైపుణ్యం లేకపోవడం, ఇటు ప్రకృతి వైపరీత్యాలు. వీటి మధ్య ఏదో బొటాబొటిగా సంసారాన్ని లాక్కొస్తున్నాడు. మధ్యలో తమ్ముళ్ల చదువులకు, చెల్లెళ్ల పెళ్లిళ్లకు హారతి కర్పూరంలా పొలాలన్నీ హరించుకొని పోగా మిగిలిన కొద్ది పొలం కూడా తన పిల్లల చదువుల కోసం తాకట్టులోకి పోయింది.

ఇప్పుడు కూతురు పెళ్లి చేయాలంటే చేతిలో డబ్బులు లేవు. నిజానికి ఇలాంటి ఆర్థిక స్థితిలో అప్పుడే కూతురు పెళ్లి చేసి ఉండేవాడు కాదతను. కానీ కూతురు వైష్ణవిని ఓ గుడిలో చూసిన సిద్ధార్థ ఇష్టపడి, తల్లిదండ్రుల ద్వారా సంప్రదించడం, పెళ్లిచూపులు, తాంబూలాలు తీసుకోవడం అన్నీ చకచకా జరిగిపోవడంతో ఎక్కడా ఆయనకు ఆలోచించే వ్యవధి చిక్కలేదు. పైగా వచ్చిన సంబంధం వాళ్లు అమ్మాయి తమకి బాగా నచ్చిందని, పైసా కట్నం అక్కరలేదనడంతో చూస్తూచూస్తూ ఆ సంబంధం వదులుకో బుద్ధి కాలేదు. ఎంత కట్న, కానుకలు వద్దన్నా కనీసం పెళ్లి ఖర్చులకైనా కాస్త డబ్బు చేతిలో ఉండాలి కనుక ప్రస్తుతం ఆ డబ్బు కోసమే షణ్ముఖరావు ఆందోళన చెందుతోంది. ప్రస్తుతం అతని అస్తులైన ఇల్లు, పొలం అన్నీ తాకట్టులోనే ఉన్నాయి. ఏమీ తాకట్టు పెట్టకుండా ఎక్కడా అప్పు దొరకదు. అదే ఇప్పటి సమస్య. ఇక ఎటువంటి తాకట్టు లేకుండా డబ్బు ఇవ్వాలంటే అది స్నేహితులలో, బంధువులలో, తెలిసినవాళ్లలో ఐతేనే కుదురుతుంది.

అయితే ఉన్నపళంగా అతనికి డబ్బు ఇవ్వడానికి అతని ఎరుకలో ఉన్న వాళ్లంతా అతనిలా మధ్యతరగతి వారే. ఇక అతను అడిగితే ఇచ్చే స్థితిలో ఉంది ఒక్క ఆయన చెల్లెలు వాసవే. వాసవిని ఓ ఇంజనీరుకిచ్చి చేశాడు ఆ కాలంలోనే. ఆమె పెళ్లికి చాలానే ఖర్చయింది. బాగానే పొలం తరిగిపోయింది. కానీ చెల్లెలు హాయిగా కాపురం చేసుకుంటే చాలనుకున్నాడు షణ్ముఖరావు. వాసవి అదృష్టమో ఏమో అమె పెళ్లయిన దగ్గర నుంచి ఆమె భర్త సద్గుణరావుకి బానే కలిసి వచ్చింది. ఆ రోజుల్లోనే అతను ఉద్యోగరీత్యా విదేశాలకి వెళ్లే అవకాశం రావడమే కాక బాగానే సంపాదించాడు. ప్రస్తుతం వారి కుటుంబంలో ఆర్థికంగా మంచి స్థితికొచ్చింది వారేనని చెప్పొచ్చు. వాళ్ల పిల్లలను పై చదువులకి అమెరికా కూడా పంపారు. బావమరిదిగా ఆర్థికంగా పెద్ద అండగా లేకపోయినా మిగతా అన్ని విషయాలలో షణ్ముఖరావు, బావకి అండ, దండగా ఉండేవాడు. ఆర్థికంగా వారికి ఎలాంటి లోటు లేనందున ఆయనా బావమరిదితో సత్సంబంధాలే కొనసాగించాడు. ఆయన వృత్తిరీత్యా దేశ, విదేశాలు తిరుగుతున్నప్పుడు అతని భార్య, పిల్లలు బాధ్యతలు షణ్ముఖరావే చూసేవాడు. ఆయన సంపాదించిన డబ్బుకి ఇక్కడ ఇండియాలో పొలాలు, స్థలాలు కొనడం లాంటి అన్ని వ్యవహారాలూ షణ్ముఖరావే చూసేవాడు. ఆర్థికంగా ఇద్దరి మధ్యా అంతరం ఉన్నా చెల్లెలు, బావగారి నుండి ఎలాంటి ఆర్థికసాయాన్ని ఆశించేవాడు కాదు షణ్ముఖరావు. బహుశా అందుకేనేమో వారిద్దరి మధ్యా స్నేహం ఎలాంటి ఆటుపోటులకు గురి కాకుండా సవ్యంగా ఉండేది.

సద్గుణరావు కూడా పేరుకు తగ్గట్టే మంచివాడు. బాగానే డబ్బు సంపాదించి ఉండటం వలన డబ్బు మనుషులకు ఎంతవరకూ అవసరం, ఎక్కడ డబ్బు కన్నా ఇతర విషయాలు ముఖ్యం ఇలా అన్నీ తెలిసిన వ్యక్తి. అందుకే కొడుకు సుందరానికి డబ్బున్న పిల్ల కాకుండా ఓ గుణవంతురాలైన పిల్ల అయితే బాగుంటుందని అతని ఆలోచన. అయితే అతని భార్య వాసవి ఆలోచనలు వేరు. చిన్నప్పటి నుంచే ఆర్థికంగా ఇబ్బందుల మధ్య పెరిగి ఉండటం వలన ఆమెకు డబ్బు పట్ల ఆపేక్ష ఎక్కువ. తన ఇంటికి వచ్చే కోడలూ డబ్బున్న కుటుంబంలోంచీ రావాలి. తన కూతుళ్లు వెళ్లే ఇళ్లు కూడా డబ్బున్న ఇళ్లే అవ్వాలనేది ఆమె గట్టి పట్టుదల. ఆమె పంతం ప్రకారమే కూతుళ్లిద్దరికీ డబ్బున్న సంబంధాలనే తెచ్చి చేసింది. వారూ ఇప్పుడు విదేశాలలో మంచి స్థితిలోనే ఉన్నారు. అయితే అల్లుళ్లకు కొన్ని చెడు అలవాట్లు ఉన్నాయని, కూతుళ్లతో సరిగ్గా ఉండరని ఏవో వార్తలు వచ్చేవి. అయితే డబ్బుంటే ఇవన్నీ పెద్ద సమస్యలే కావని ఆమె అభిప్రాయం. ప్రస్తుతం కొడుక్కి మరో శ్రీమంతుల బిడ్డను వెదకడంలో నిమగ్నమయి ఉంది ఆమె ఇప్పుడు.

తులసమ్మగారికి మాత్రం తన కూతురు వైష్ణవిని సుందరానికిచ్చి చేయాలని ఉండేది. దాని జీవితమైనా బాగుపడుతుందని, కానీ వాసవి ఏనాడూ ఆ మాట ఎత్తకపోవడంతో ఊరుకుంది. అదృష్టవశాత్తు ఇప్పుడు సిద్ధార్థ రూపంలో ఓ మంచి సంబంధం వారి తలుపు తట్టినట్లయింది.

మరునటి రోజు షణ్ముఖరావు చెల్లెలింటికి వెళ్లాడు. ఆ మాట, ఈ మాట అయిన తరువాత వైష్ణవి కొచ్చిన సంబంధం గురించి చెప్పాడాయన. సద్గుణరావు కాస్త బాధపడ్డాడు. ఓ మంచి అమ్మాయి తన ఇంటికి వచ్చే అవకాశం పోయినందుకు. వాసవి మాత్రం బాగా సంతోషించింది. ఎంతైనా అన్న కూతురికి పెళ్లి కుదిరిన ఆనందమేమో అనుకొన్నాడాయన.

చివరికి ఎలాగోలా ధైర్యం చేసి తన సమస్యను చెల్లెలు, బావగారు ముందు ఉంచాడు షణ్ముఖరావు.

బావమరిది మానసిక స్థితి అర్థం చేసుకొన్న సద్గుణరావు బావమరిది భుజం మీద చేయి వేశాడు. తాను అండగా ఉంటాను అన్న హామీని చేతల ద్వారా తెలియజేశారాయన.

వాసవి కూడా "ఎంత మాట అన్నయ్యా... మన అమ్మాయికి మంచి సంబంధం వస్తే ఆమాత్రం సాయం చేయకుండా ఉంటామా.. ఇది నా బాధ్యత అనుకో" అంటూ ఎంతో అభిమానం కురిపించింది. అంతేకాక ఉన్నపళంగా లోపలకు వెళ్లి ఓ ఇరవై వేలు తీసుకొచ్చి ఇచ్చింది. "ఇది ఖర్చులకు ఉంచు. రేపు మీ బావగారు బ్యాంకుకు వెళ్లి ఓ లక్ష రూపాయలు తీసుకొని వచ్చి ఇస్తారు. ఇంకా ఏమైనా అవసరం ఉంటే మొహమాటం లేకుండా అడుగు" చెల్లెలు ఆప్యాయతకి, బావగారి మంచి మనసుకి కదిలిపోయాడు షణ్ముఖరావు. ఇద్దరి చేతులు పట్టుకొన్నాడు. ఆయనలోని కృతజ్ఞత ఆనంద భాష్పాల రూపంలో వారిద్దరికీ తెలుస్తోంది.



"ఇంకా చేయాల్సిన పెళ్లిపనులు చాలా ఉన్నాయి" అంటూ ఆ రోజు రాత్రే వెళ్లిపోయాడు షణ్ముఖరావు. ఆరోజు రాత్రి పడుకోబోయే ముందు సద్గుణరావు అన్నాడు భార్యతో "మీ అన్నయ్యను చూస్తే చాలా జాలి వేసింది వాసవి.. పాపం జీవితం అంతా కుటుంబం కోసం కష్టపడుతూనే ఉన్నాడు.. చివరికి తన కూతురు పెళ్లి చేయాల్సిన పరిస్థితి వచ్చేసరికి అభిమానం చంపుకొని అయిన వాళ్లనే అడగాల్సిన పరిస్థితి వచ్చింది. అయినా నువ్వు స్పందించిన తీరు నాకు ఎంతో నచ్చింది. నేను ఇస్తే అతను మరింత అభిమానపడతాడేమో అని సందేహించాను. నువ్వే అలా వెంటనే పూనుకోవడంతో అతను అడగాల్సిన అవసరం తప్పింది. ఎంతైనా నువ్వు చాలా మంచి పని చేశావు"

"నేనిచ్చింది మా అన్నయ్య కష్టాల్లో ఉన్నాడని కాదు. ఇప్పుడు మనం వెంటనే సహాయం చేయకపోతే ఆ వచ్చిన సంబంధం కూడా చేజారిపోయిందంటే ఇక దానికి ఆయన ఎప్పటికీ పెళ్లి చేయలేడు. ఆ తర్వాత మేనత్త కొడుకుండగా బయట సంబంధం దేనికీ అని అంతా మనకి పడి ఏడుస్తారు. అప్పుడు ఇక తప్పనిసరై మన సుందరానికి చేసుకోవాల్సి వస్తుంది" అంది గంభీ

రంగా వాసవి.


"మంచిదే కదే! పైగా వైష్ణవి లక్షణమైన పిల్ల. చిదిమి దీపం పెట్టుకోవచ్చు. దానికేం తక్కువ?" అన్నాడు ఆశ్చర్యపోతూ సద్గుణరావు.

"మీకేం తెలీదు. దానికి పెళ్లి కూడా చేయలేని స్థితిలో ఉన్నాడు మా అన్నయ్య. ఇక దాన్ని చేసుకుంటే సుందరానికి రేపు వాడేం పెదతాడు. కట్న, కానుకల సంగతి మర్చిపోండి. కనీసం ఇక ఏ పండక్కో, పబ్బానికో అత్తింటికి వెళ్లినా ఖర్చులకీ వీడే వాళ్లకి డబ్బివ్వాల్సి ఉంటుంది. ఇంత చదువూ చెప్పించి, వాడు ఈ రోజు ఇలా అమెరికాలో ఉండేంత స్థితికి తీసుకొచ్చింది ఇలాంటి సంబంధం చేయడానికా? వాడికి ఇప్పుడు మార్కెట్‌లో చాలా పెద్దరేటు ఉంది. దీనికన్నా అందగత్తెలు, డబ్బున్న వాళ్లు, పెద్ద చదువులు చదివిన వాళ్లు కో అంటే కోటి మంది ఉంటారు. అది చదివింది డిగ్రీనే. ఆమాత్రం దానికి లక్షలు జీతాలు పోసే ఉద్యోగాలు ఏం వచ్చి వళ్లో వాలవు కదా. అదీ మంచిదే కాదనను. కానీ వెదికితే సుందరానికీ అన్ని అర్హతలతో పాటు మంచి పిల్లనీ చూడొచ్చు" ఆమె ప్రతి మాటలోనూ డబ్బే కనిపించింది సద్గుణరావుకి.

గుణానికి విలువనివ్వని, జీవితంలో ప్రతీదానిని డబ్బుతో వెలకట్టి చూసే ఆ మనిషికి ఇక ఏం చెప్పినా ప్రయోజనం ఉండదని అర్థం అయిపోయిందతనికి. పాతికేళ్లనాడు తనూ ఇలా ఆలోచించి ఉంటే అప్పటికే సంఘంలో మంచి స్థితిలో ఉన్న తాను వాసవిని చేసుకొని ఉండేవాడా? నిజానికి అతను వాసవి కన్నా షణ్ముఖరావు మంచితనానికి, గౌరవప్రదమైన కుటుంబం అని విని అలాంటి కుటుంబంలోంచీ వచ్చే అమ్మాయి అంటే మంచి అమ్మాయి అని ఆలోచించి చేసుకొన్నాడు. ఇతర విషయాల్లో బానే ఉన్నా డబ్బు విషయంలో మాత్రం భార్యని మార్చలేకపోయాడతను.

ఇప్పుడు కూడా ఓ లక్ష ఇచ్చి వదిలించుకుంటే తన కొడుక్కి లక్షలు మూటగట్టి తెచ్చే కోడలుని వెదికి తెచ్చుకోవచ్చనే దూ(దు)రాలోచనతోనే అన్న దగ్గర అలా నటించిందని అప్పటికే అర్థమయ్యి మరింకేమీ మాట్లాడలేకపోయాడు సద్గుణరావు.

ఉన్నంతలో బాగానే పెళ్లి చేశాడు షణ్ముఖరావు. ముఖ్యంగా దేనికి వంకలు పెట్టకుండా, ప్రతీదానికి షణ్ముఖరావు స్థోమతకి తగ్గట్టుగానే పెళ్లి కానిచ్చారు




## బిజీ బిజీ నమిత

తెలుగు తెర ద్వారానే హీరోయిన్ అయిన నమిత తమిళ రంగానికెళ్లి టాప్ హీరోయిన్ స్థాయికి ఎదిగింది. 'మరీ బొద్దు'గా వుండడం వల్ల కూడా టాలీవుడ్ చాన్సులు ఆమెకి కరువయ్యాయి. కానీ ఇటీవలె 'కొంచెం' స్లిమ్ అయినట్టుగా వుండడం వల్లనో ఏమో ఒకటి రెండూ తెలుగు సినిమాలు ఆమె ఇంటి తలుపు తట్టాయి. తాజాగా ఆమెకి బాలకృష్ణతో నటించే చాన్స్ వచ్చింది. బోయపాటి శ్రీను దర్శకత్వంలో బాలకృష్ణ హీరోగా నిర్మాణం కానున్న సినిమాలో నమిత ఓ నాయికగా నటిస్తోంది.

మగపెళ్లివాళ్లు కూడా. అసలు పెళ్లికొడుకు సిద్ధార్థ అయితే "హాయిగా రిజిస్టర్ మ్యారేజ్ చేసుకుంటే సరిపోతుంది కదా!" అని అన్నాడు.

కానీ "అలా కాదు.. ఎవరి ముచ్చట్లు వారికుంటాయి కదా. ప్రతీ ఆడపిల్లకీ తన పెళ్లి ఓ మధుర స్మృతి కనుక ఉన్నంతలో పెళ్లిని సాంప్రదాయసిద్ధంగా చేస్తేనే ఆ పిల్లకి సంతోషం" అని పెద్దలు చెప్పడంతో సరే అన్నాడతను.

సిద్ధార్థ తల్లిదండ్రులకు కూడా వైష్ణవి బాగా నచ్చింది. బంగారం లాంటి కోడలు ఇంటికి వస్తుంటే ఇంకా ఇతర కానుకలెందుకు అని వారు కూడా పెళ్లి బాధ్యతలు పంచుకొని షణ్ముఖరావుకి అన్ని విధాలా అండగా నిలబడ్డారు. పెళ్లిలో వాసవి అంతా తన పెత్తనమే అన్నట్లు సందడిగా తిరిగింది. అన్నపై ఆమెకుండే అభిమానాన్ని జనం అంతా గొప్పగా చెప్పుకొన్నారు. ఆమెకు కావాల్సింది అదేనని, ఎంతైనా ఆ పెళ్లికి ఆర్థిక సాయం చేసిన హోదా ఎటూ ఉండనే ఉంది కదా అనుకొన్నాడు సద్గుణరావు.

అతనికి ఓ పక్క వైష్ణవి లాంటి ఓ మంచి అమ్మాయిని కోడలిగా తెచ్చుకోలేకపోయానే అని బాధగానే ఉన్నా సిద్ధార్థని, వారి కుటుంబాన్ని చూశాక ఓ మంచి కుటుంబంలోకి వెళ్తోంది కదా అని తృప్తిగా, మనస్ఫూర్తిగా ఆమెని ఆశీర్వదించాడాయన.

వైష్ణవి పెళ్లి అయిపోవడంతో ఇక తనకు 'అన్ని విధాలా తగిన' అమ్మాయి అన్వేషణలో పడింది వాసవి. వచ్చిన అనేకమంది స్థితిమంతుల పిల్లల్లోంచి కొంతమందిని ఎంపిక కూడా చేసి కొడుకుని ఇండియా రమ్మంది.

ఓ సుమూహూర్తాన కొడుకు అమెరికా నుండీ దిగాడు. ఒంటరిగా కాదు, జంటగా. అమెరికాలోనే ఓ అమెరికన్ అమ్మాయిని పెళ్లి చేసుకొని మరీ వచ్చాడు.

"అనుకోకుండా జరిగిపోయింది. అందుకే ముందుగా చెప్పడానికి కుదరలేదు. ఫోన్‌లో చెప్పి మిమ్మల్ని కంగారు పెట్టడం ఎందుకు అని శలవు దొరకగానే సతీసమేతంగా వద్దాంలే అని చెప్పలేదు" అని చెబుతోన్న కొడుకు మాటలకి కొయ్యబారి చూస్తూ ఉండిపోయింది వాసవి.

○